క్లుప్తంగా

నేడు మాలకొండలో బహిరంగ వేలంపాట

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తలనీలాలకు సంబంధించిన బహిరంగ వేలం పాట ఈ నెల 10న కొండమీద ఉన్న కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యానిర్వాహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. పాటలో పాల్గొన్నదలిచిన వారు దేవస్థానానికి రూ.25 లక్షలు ధరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు. గత ఏడాది తలనీలాల పాట రూ.1,90,89,999లకు సొంతం చేసుకున్నారు. వేలంపాటలో పాల్గొన్నదలిచిన వారంతా హిందువులై ఉండాలని ఆయన తెలిపారు. పాట దక్కించుకున్న వ్యక్తి దేవస్థానం నిబంధనల ప్రకారం సగం మొత్తం చెల్లించాలని చెప్పారు.

కట్నం వేధింపుల కేసులో ఏడేళ్ల జైలుశిక్ష

ఉలవపాడు: కట్నం వేధింపుల కేసులో ఉలవపాడుకు చెందిన తన్నీరు వేణుకు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు ఏడీజే కోర్టు గురువారం తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు..ఉలవపాడు వడ్డెరపాలేనికి చెందిన వేణుకు.. కీర్తితో వివాహమైంది. అయితే కట్నం వేధింపులు తాళలేక 2012 ఆగస్టు 12న నిప్పంటించుకొని కీర్తి ఆత్మహత్య చేసుకుంది. దీనిపై వేణు, తల్లి లక్ష్మమ్మపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణ తరువాత గురువారం వేణుకు ఏడేళ్లు జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. కేసులో ఏ2 గా ఉన్న లక్ష్మమ్మ మరణించినట్లు తెలిపారు. బాధితురాలి తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చావలి రమేష్ కేసును వాదించారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన జడ్జి


హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి

కనిగిరి రూరల్: హైకోర్టు ఆదేశాల మేరకు పట్టణంలోని గార్లపేట రోడ్డు ఉన్న బీసీ–1 బాలుర వసతి గృహాన్ని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్‌చంద్ర గురువారం రాత్రి అకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో అమలు చేస్తున్న మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో వండిన భోజనాన్ని తిని పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి, సిబ్బంది ఉన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి


గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

గుడ్లూరు: గర్భిణులు పోషక విలువులున్న ఆహారం తీసుకోవాలని వైద్యాధికారి మారుతీ రావు అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష యోజన కార్యక్రమం కింద 32 మంది గర్భిణులకు గురువారం వైద్యాధికారి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. వేసవికాలం వచ్చినందున గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోవిడ్ మార్గదర్శకాలను పాటించాలన్నారు. ప్రతి నెల వైద్యశాలకు వచ్చి క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యశాలలోనే ప్రసవాలు చేయించుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. మజ్జిగ, పండ్లు, డ్రైఫ్రూట్స్‌ను అందచేశారు. సీహెచ్‌ఓ భాస్కరరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

వలేటివారిపాలెం: గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ శ్రీనివాసరావు పీఎంఎస్‌ఎంఏ పథకం కింద 9 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో హెచ్‌బీ తక్కువ ఉన్న వాళ్లని గుర్తించి ఐరన్ ట్యాబ్లెట్లు ఇచ్చారు. కొంత మంది ఐరన్ పోలిక్ యాసిడ్, కాల్షియం, బి.కాంప్లెక్స్ ట్యాబ్లెట్లు అందజేశారు. పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఆయన వెంట సీహెచ్‌ఓ శివరామయ్య, పీహెచ్‌ఎన్ నవమణి, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

కనిగిరిలో చోరీ

- రూ.1.60 లక్షల విలువైన ఆభరణాలు, రూ.20 వేల నగదు చోరీ

కనిగిరి రూరల్: పట్టణంలోని ఓ ఇంట్లో చోరీ జరిగి రూ.1.60 లక్షల విలువైన ఆభరణాలు, రూ.20 వేల నగదు అపహరించారు. పోలీసుల కథనం ప్రకారం..పట్టణంలోని శివనగర్ కాలనీకి చెందిన పి. కాశమ్మ ఇంట్లో దొంగలు పడి ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి బీరువా తాళం పగులగొట్టి అందులోని సుమారు రూ.20 వేల నగదు, సుమారు 15 సవర్ల బంగారు ఆభరణాలు అపహరించు కెళ్లారు. బాధితురాలు పి.కాశమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి


కనిగిరిలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి.


చాగల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎస్‌పురం: వైఎస్సార్ సీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి కోరారు. మండలంలోని నల్లమడుగుల, అయ్యలూరివారిపల్లి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాదరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ముడుమాల రాములమ్మా నారాయణరెడ్డి, సర్పంచ్ అంటోని, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, ధనెంకుల నాగేంద్ర, మాధవ్, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, పాలుగుళ్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పామూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి పలువురు నాయకులు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని కోరుతూ ఓటర్లకు నమూనా బ్యాలెట్ అందజేసి ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనతో రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ సెంట్రింగ్‌చాంద్‌బాషా, యాదాల వెంకట సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షేక్.అబ్దుల్, షేక్.నాయబ్‌రసూల్, శ్రీరాం శ్రీనివాసులు, ఎంపటీ నాయబ్‌రసూల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉలవపాడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ, వైఎస్సార్‌టీయఫ్, టీచర్స్ గిల్ట్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని చాగల్లులో పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కరేడులో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డిచంద్రశేఖరరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు కేశవరపు జాలిరెడ్డి, టీచర్స్ గిల్ట్ నాయకులు ప్రభాకరరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ధనకోటి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్, సర్పంచ్ లతాచంద్రశేఖర్, వైస్ ఎంపీపీ దాసరి రమణయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాషా, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

లింగసముద్రం: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు ప్రచారంచేశారు. మండలంలోని ముత్యాలపాడు, ముత్తంవారిపాలెం, మేదరమిట్లపాలెం గ్రామాల్లో శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. మండలంలోని నాలుగు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ మోడల్‌స్కూల్, గురుకుల పాఠశాలల, మరికొన్ని పాఠశాలలు తిరిగి ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్టారెడ్డి, సర్పంచ్ దామా సీతారామయ్య, కేవీ నాయుడు, కన్నె రాజారావు, వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, బత్తిన మధు, చీమల శ్రీను, కేశంరెడ్డి క్రిష్టారెడ్డి, గంగినేని మధు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఆదరించండి

పొన్నలూరు: ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. పొన్నలూరులో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నమూనా బ్యాలెట్ పేపర్లు అందజేసి, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పాలడుగు కోటయ్య, గడ్డం ప్రసాద్, పల్లపోతు వెంకటేశ్వర్లు, ముప్పరాజు చెంచయ్య, బోడా మల్లికార్జున, ముదివర్తి శివ, పల్లపోతు సురేష్, చుండి ఏసుబాబు, చుండి నవీన్, సాధు మధు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్ర శేఖరరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ శ్రేణులు పట్టణం, రూరల్ గ్రామాల్లో గురువారం ముమ్మర ప్రచారం చేశారు. పట్టణంలోని 1, 2, 4,13,15,19,20 వార్డుల్లో వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. 15వ వార్డులో జరిగిన ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.సుజాత మాట్లాడుతూ ప్రథమ ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2వ వార్డులో జేసీఎస్ పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, ఎస్కే షరీఫ్, 1, 20 వార్డుల్లో కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీను, పసుపులేటి దీప, శ్రీ రాం సతీష్, కన్వీనర్లు, గృహ సారథులు, 19వ వార్డు కన్వీనర్లు ఎస్కే ఖాజా మోహిద్దీన్, ప్యారీజాన్, స్టోర్ ఖాజాలు ప్రచారం చేశారు. 4వ వార్డులో కౌన్సిలర్ నక్కా రామకృష్ణా, పాపాసాని కృష్ణారెడ్డి, ఆంథోని, పి శ్రీనివాసులరెడ్డిలు ప్రచారం చేశారు. బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్కే షరీఫ్, మన్సూర్, ఖాజా, పాదిలి తిరుపతయ్య, దేనుకొండ సుబ్బారావు, షాహీద్, మస్తాన్‌బాషా, జానీ, కరీమున్నిసా, దుర్గమ్మ, భాగ్యమ్మ, నాగూర్ బీ, భారతీ, జిలానీ, కంటు గురవయ్య, పండ్ల ఖాదర్, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని యడవల్లి, బడుగులేరు తదితర పంచాయతీల్లో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, పార్టీ మండల కన్వీనర్లు అట్లారామచంద్రారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, మాలీ యాదవ్‌లు నిర్వహించారు. శ్రీహరిరెడ్డి, గోవిందరెడ్డి, సర్పంచ్ బుల్లబ్బాయి, సరళమ్మ మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ కోటమ్మ, పోలయ్య, అంకిరెడ్డి పాల్గొన్నారు.


పొన్నలూరులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు


పామూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కందుకూరు పెద్ద బజారులో ప్రచారం చేస్తున్న నాయకులు


నల్లమడుగులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


బడుగులేరులో ప్రచారం చేస్తున్న నేతలు

కందుకూరు అర్బన్: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని పట్టణంలోని పెద్ద బజారులో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్, పబ్బిశెట్టి శివ, కందగడ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి వెంకన్న, వేములరావు, చీదెళ్ల వేణు, తాతా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులకు, సచివాలయ ఉద్యోగులపై ఉందని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు జరిగే మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగే సమస్యలపై సంబంధిత అధికారులు స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. గుడిపాటిపల్లిలో బెల్ట్‌షాప్‌లు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ పి.నాగేశ్వరరావు కోరారు. గుడిపాటిపల్లి, వెలిగండ్ల గ్రామాల్లో తాగునీటి పథకాలకు సంబంధించి విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారని, దాని గురించి అధికారులను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదని సర్పంచ్‌లు కటికల రిబ్కా, తాతపూడి సురేష్‌బాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ వై భారతీ యాదవ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పార్వతి, ఎంపీటీసీ సభ్యురాలు స్వప్న, సర్పంచ్ కటికల రిబ్కా, సచివాలయ మహిళా ఉద్యోగులను ఎంపీడీఓ తాతపూడి సుకుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎంఈఓ దాసూప్రసాద్, ఏఓ రంగాకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి


కుంట పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ శీనారెడ్డి


ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఏపీఓ

- డ్వామా పీడీ శీనారెడ్డి

మర్రిపూడి: గ్రామాలల్లో రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి ఉపాధి కూలీలతో చేయించాలని డ్వామా పీడీ శీనారెడ్డి ఆదేశించారు. మండలంలోని చిమట గ్రామంలో సంద్యాలవారి కుంటలో ఉపాధి హామీ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ.. అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు పంట పొలాల్లో నీటికుంటలు పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు. కుంటకు రాతి కత్తువలు ఏర్పాటు చేసి అధికమైన నీరు బయటకు వెళ్లేలా అలుగు నిర్మించాలని సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో వాటర్‌షెడ్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన వెంట ఏపీఓ వెంకట్రావు, ఈసీ బషారతుల్లా, టెక్నికల్ అసిస్టెంట్, ఎఫ్ఏలు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

కందుకూరు రూరల్: మండలంలోని కొండముడుసుపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఏపీఓ ఎల్ సుజాత గురువారం పరిశీలించారు. గ్రామంలో కందుకూరు పంట కాలువలో పనిచేస్తున్న కూలీలతో ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా పంట కాలువలను ఎంపిక చేసి పనులు చేయిస్తున్నామన్నారు. కూలీలు కొలత ప్రకారం పనిచేస్తే ఎక్కువ కూలి వస్తుందని చెప్పారు. ఒకరికి బదులు మరొకరు పనికి రానీయవద్దని, పనికి వచ్చిన వారికి మాత్రమే మస్టర్ వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఉదయాన్నే ఆరు గంటలకు వచ్చి 10 గంటలకు వెళ్లేలా కూలీలు ఉపాధి పనులకు రావాలని చెప్పారు.

మూడు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు


కొల్లూరుపాడు అండర్‌పాస్ పై లారీని ఢీకొన్న బైకు.


రాజుపాలెం సమీపంలో హైవే వాహనాన్ని ఢీకొట్టిన బైకు

ఉలవపాడు: మండల పరిధిలోని జాతీయరహదారిపై గురువారం జరిగిన మూడు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలయ్యాయి. కొల్లూరుపాడు అండర్‌పాస్ పైన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొనడంతో బైకు నడుపుతున్న కావలి మండలం తుమ్మలపెంటకు చెందిన మోహనరావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. రాజుపాలెం జంక్షన్ వద్ద మలుపు తిరుగుతున్న ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని కారు ఢీకొనడంతో బైకు మీద ఉన్న ఉలవపాడు మండలం బద్దిపూడికి చెందిన వినయ్, శ్రీదేవిలకు గాయాలయ్యాయి. వీరిని పోలీసు వాహనంలో ఉలవపాడు సీహెచ్‌సీ వైద్యశాలకు తరలించారు. రాజుపాలెం రత్నసాయి సురక్షిత మందిరం వద్ద హైవే నీటి వాహనాన్ని వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెదపట్టపుపాలెంకు చెందిన వాయల తిరుపతి, చాకిచర్లరెడ్డిపాలెంకు చెందిన పెల్లేటి రమణయ్యలకు గాయాలయ్యాయి. వీరిని 108 సిబ్బంది కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీ


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

గుడ్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కందుకూరు డీఎస్పీ కండె శ్రీనివాసరావు గురువారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన గదులు, పరిసరాలను పరిశీలించారు. రెండు కేంద్రాలు పట్టభద్రుల ఓటర్లకు, ఒక పోలింగ్ కేంద్రం ఉపాధ్యాయు ఓటర్లు కోసం కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఎస్సైకు సూచనలు చేశారు. డీఎస్పీ వెంట ఎస్సై ప్రసాదరెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కావులూరి వెంకటేశ్వర్లు, జీవన్‌కుమార్ ఉన్నారు.

లింగసముద్రం: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక కేఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ కండే శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఉండేలా చూడాలని ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లుకి సూచించారు. ఎన్నికల సందర్భంగా బూత్‌ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద బారికేడ్లును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

పాఠశాలకు మంచి పేరు తీసుకురండి

లింగసముద్రం: విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ హుస్తార్ అన్నారు. పీఏసీ కమిటీ సభ్యుడు కుమ్మిత ఓబుల్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. అనంతరం సరస్వతిదేవికి పూజలు చేశారు.

ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం


అమ్మవారికి పుష్పాభిషేక పూజల్లో భక్తులు


అభిషేకాలకు గంగా జలాలతో భక్తులు

కనిగిరి రూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, వాసవీ కళ్యాణ సదన్ నూతన పునఃనిర్మాణ కార్యక్రమాలు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. సుమారు 75 ఏళ్ల నాటి ఆలయాన్ని నూతనంగా నిర్మించేందుకు పట్టణ ఆర్యవైశ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు వేద పండితులు రావినూతల రమేష్ శర్మ, అనపర్తి సుబ్రహ్మణ్యం, కాజా బాలసుబ్రహ్మణ్య శర్మల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, మాతృక పూజ, కలశస్థాపన, చండి పారాయణం, అగ్ని ప్రతిష్ట, అమ్మవారి గ్రామోత్సవం కనులపండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అఖిలభారత వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి శ్రీనివాసులు, కొలిపర్తి వెంకట స్వామి, బచ్చు వెంకట రమేష్, కోటాకొండలు, కొలిపాకుల దుర్గా శ్రీనివాసులు, తాళ్లూరి రామసుబ్బయ్య, నార్లపాటి మల్లికార్జున, వెలుగూరి చంద్ర, సాయిబాబా దేవస్థానం అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, అంగులూరి అనీల్, మాజీ సర్పంచ్ దేవకి లలితకుమారి, కౌన్సిలర్ దేవకి సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో పొగాకు వేలం ప్రారంభం


పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

టంగుటూరు: టంగుటూరు వేలం కేంద్రంలో పొగాకు వేలం గురువారం ప్రారంభమైంది. తొలుత రైతులు, బోర్డు సిబ్బంది, వ్యాపారులతో కలిసి వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు పూజలు చేశారు. తొలిరోజు తుమాడు గ్రామ రైతులు 45 పొగాకు బేళ్లను వేలానికి ఉంచగా అన్నీ కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.200 పలికింది. ముఖ్య అతిథులుగా హాజరైన గుంటూరు బోర్డు ప్రధాన కార్యాలయ సెక్రటరీ, ఆక్షన్ మేనేజర్ దివి వేణుగోపాల్, ప్రొడక్షన్ మేనేజర్, రీజినల్ మేనేజర్ కృష్ణశ్రీ వేలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సభ్యులు బొడ్డంపాటి బ్రహ్మయ్య, ఐటీసీ మేనేజర్ శివకుమార్, ఐటీసీ మార్కెటింగ్ కమిటీ మేనేజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేలం ప్రారంభం

- తొలి రోజు గరిష్ట ధర కేజీ రూ.200


వేలం కేంద్రంలో కంపెనీ ప్రతినిధులు, పొగాకు రైతులు

కనిగిరి రూరల్: కనిగిరి పొగాకు వేలం కేంద్రంలో గురువారం పొగాకు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. తొలి రోజు వేలానికి 45 బేళ్లు రాగా 43 బేళ్లకు కొనుగోలు చేసి 2 బేళ్లను తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 6 కంపెనీల ప్రతినిధులు పొగాకు వేలంలో పాల్గొన్నారు. భూతంవారిపల్లి, పొలవరం, ఇమ్మడి చెరువు రైతుల పొగాకు బేళ్లను వేలంలో ఉంచారు. కొనుగోలు చేసిన బేళ్లన్నింటినీ కేజీ రూ.200 చొప్పున పలికినట్లు వేలం నిర్వహణాధికారి పీకే వీరభద్ర తెలిపారు. అలాగే శుక్రవారం బడుగులేరు, చల్లగిరిగిల్ల, గానుగపెంట, పట్టాభిరామపురం, తుమ్మగుంట, గడ్డమీద పల్లి, దిరిశవంచ, కొత్తపల్లి, కమ్మవారిపల్లి, యర్రోబనపల్లి గ్రామాలకు చెందిన పొగాకు బేళ్లను వేలానికి తేవాలని కోరారు. బ్యార్నీకి మూడు బేళ్లను మాత్రమే నాణ్యమైన వాటిని తీసుకురావాలని సూచించారు. వేలం ప్రారంభోత్సవంలో పొగాకు రైతు ప్రతినిధులు కాసు వెంకటేశ్వరరెడ్డి, పిల్లి తిప్పారెడ్డి, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

గుడ్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు. మండలంలోని 24 పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు హాజరు కావాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


ఆటల పోటీల్లో గెలిచి అందుకున్న బహుమతులతో మహిళలు

పామూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సెయింట్‌మార్క్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎం జయకుమార్ అన్నారు. మహిళాదినోత్సవ వేడుకలు, పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులకు, వారి తల్లులకు వివిధ రకాల ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జయకుమార్ మాట్లాడుతూ మహిళలు విద్య, సేవాకార్యక్రమాల్లో, ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలన్నారు. దూబగుంట్లలో సార్డ్‌స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శితో పాటు ఇతర మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధులు, కార్యదర్శి ఆదాంబీ పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల తనిఖీ

హనుమంతునిపాడు: మండలంలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న నాడు నేడు పనులు ఎంపీడీఓ ఎం.క్రిష్ణారావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పనులో నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలన్నారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి, ఏఈ తదితరులు పాల్గొన్నారు.